తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

7 ఆగస్టు 2025

సంపుటి : 354


సంచిక : 2

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఢిల్లీలో రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా అట్టర్ ఫ్లాప్..

- దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదు
- బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదు
- బీసీ ధర్నాపై హరీశ్‌రావు సెటైర్లు

హైదరాబాద్,
బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై

-మిగతా 2 లో



## బీసీ రిజర్వేషన్లపై

# మీకెందుకు కక్ష

### బీసీ బిల్లు ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతాం

### తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?

- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా.. గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- బీజేపీ,బీఆర్ఎస్ తీరును తప్పు పట్టిన రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,
బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను

-మిగతా 2 లో



## ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

- 2019 తర్వాత తొలిసారి
- ఆగస్టు 31 నుంచి రెండ్రోజుల పర్యటన

న్యూఢిల్లీ,
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు

-మిగతా 2 లో



## ఆ ఓటర్ల వివరాలు వెల్లడించండి


- ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ
బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత సుమారు 65 లక్షల మంది ఓటర్లను లిస్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అయితే డిలీట్ చేసిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆగస్టు 12 లేదా 13వ తేదీల్లో బీహార్ సిర్ ప్రక్రియపై సుప్రీంకోర్టులో మళ్లీ విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలను బహిర్గతం చేయాలని

-మిగతా 2 లో

## మరోసారి భారత్‌ను టార్గెట్ చేసిన డొనాల్డ్ ట్రంప్..

- అదనంగా 25శాతం సుంకాలు..
- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు..!



న్యూఢిల్లీ,
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను మరోసారి టార్గెట్ చేశారు. మిత్రదేశం అని చెప్పుకుంటూనే 50శాతం సుంకాలు విధించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేపడుతుండడంతోపై ట్రంప్ 25శాతం అదనంగా సుంకాలు విధించారు. సుంకాలు అమలు చేసేందుకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేశారు. సుంకాలు ఆగస్టు 7 నుంచి అమలులోకి రానున్నాయి.

-మిగతా 2 లో

## ఉత్తరాఖండ్ జలప్రళయం..

### 28 మంది కేరళ పర్యాటకుల బృందం గల్లంతు



న్యూఢిల్లీ,
ఉత్తరాఖండ్ జలప్రళయంతో అక్కడికి వెళ్లిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. ఆ బృందంలోని వారిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా తెలిసింది. వారిలో ఓ దంపతులకు చెందిన బంధువు మీడియాతో మాట్లాడుతూ.. తాను వారితో మాట్లాడి ఒకరోజు గడిచిందన్నారు.తాము మాట్లాడినప్పుడు వారు ఉత్తరకాశీ నుంచి ఉదయం

-మిగతా 2 లో

## బీసీలపై కాంగ్రెస్ దొంగ ప్రేమ

- 50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం
- కేంద్ర మంత్రి బండిసంజయ్



హైదరాబాద్,
50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా?.. సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్ర మంత్రి బండిసంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే

-మిగతా 2 లో



## ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

### కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

హైదరాబాద్,
బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా

-మిగతా 2 లో

## కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

- 42శాతం రిజర్వేషన్లలో వారికి అండగా నిలబడ్డాం
- బీసీ కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం
- ఢిల్లీ మహాధర్నాలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



న్యూఢిల్లీ
తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కిపెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో టీ-పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ

-మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

### ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు



హైదరాబాద్,
కేంద్రం హోం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జారా?ండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారంనాడు హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు.

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# ఢిల్లీలో రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా అట్టర్ ఫ్లాప్..

(మొదటి తరువాయి)

హరీశ్‌రావు ట్విట్టర్(ఎక్స్) వేదికగా విమర్శలు గుప్పించారు.మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. "మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం" అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. "ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం" అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు. మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు.

## ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

(మొదటి తరువాయి)

వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆ ఓటర్ల వివరాలు వెల్లడించండి

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు చెప్పింది.జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్వల్ భూయాన్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన ఓటర్ల వివరాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమర్పించారని, అయితే ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాలని, ఈ కేసులో పిటీషన్ వేసిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కు కూడా ఓ కాపీని ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. శనివారం లోగా రిప్లై నమోదు చేయాలని, ఏడీఆర్‌కు చెందిన ప్రశాంత్ భూషణ్ దాన్ని పరిశీలిస్తారని, అప్పుడు ఏ విషయాన్ని వెల్లడించాలి, వెల్లడించకూడదో తెలుస్తుందని బెంచ్ తెలిపింది. డిలీటైన 65 లక్షల ఓటర్లు మరణించార లేక శాశ్వతంగా ఇండ్లు మారారా.. అన్న కారణాలు వెల్లడిస్తూ జాబితాను రిలీజ్ చేయాలని ఏడీఆర్ తన అప్లికేషన్‌లో కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన లిస్టులో ఉన్న కనీసం 15 మంది బ్రతికి ఉన్నట్లు నిరూపిస్తే, ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తామని కోర్టు చెప్పింది.

## ఉత్తరాఖండ్ జలప్రళయం..

(మొదటి తరువాయి)

8.30కు గంగోత్రికి బయల్దేరినట్లు వెల్లడించారని ఆయన తెలిపారు. ఆ తర్వాత వారి మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయని, ఆ తర్వాత నుంచి వారితో ఎలాంటి కాంటాక్టు లేదని చెప్పారు. ఫోన్లలో బ్యాటరీ అయిపోయిందా, లేదంటే వారున్నచోట సిగ్నల్ లేదా, మరేదైనా జరిగిందా అనేది అర్థం కావడంలేదని ఆందోళన వ్యక్తంచేశాడు. అతడు చెప్పిన వివరాల ప్రకారం.. హరిద్వార్‌కు చెందిన ఓ ట్రావెల్ ఏజెన్సీ 10 రోజులపాటు ఉత్తరాఖండ్ ట్రిప్ ఏర్పాటు చేసింది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ధరాలీ కీలకమైన స్టాప్. అదేసమయంలో మంగళవారం అక్కడ భారీగా మెరుపు వరద విరుచుకుపడింది. క్షణాల్లో భవనాలు మట్టి కింద కూరుకుపోయాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. డజన్ల మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. వారి జాడ కోసం సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## బీసీలపై కాంగ్రెది దొంగ ప్రేమ

(మొదటి తరువాయి)

మద్దతిస్తామని క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్‌సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. 27మంది బీసీ కేంద్రమంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత బీజేపీదేనని బండి సంజయ్ కేంద్రంపై నెపం మోసిందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కాంగ్రెస్ నేతలు తప్పుకోవాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగవడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు. ఈరోజు న్యూఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందే తప్పా బీసీల కోసం కానేకాదని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను ఘోరంగా మోసం చేస్తోంది. అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బండి సంజయ్ ఆక్షేపించారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట

(మొదటి తరువాయి)

జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరపు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

# బీసీ రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

(మొదటి తరువాయి)

గద్దె దింపి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోదీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక దిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు- ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు.

బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు.

బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి భారత్‌ను టార్గెట్ చేసిన డొనాల్డ్ ట్రంప్..

(మొదటి తరువాయి)

అదనపు సుంకాలు 21 రోజుల తర్వాత అమలులోకి వస్తుంది. ట్రంప్ తొలి సుంకాలు అమలులోకి రావడానికి 14గంటల ముందు అదనంగా సుంకాలు విధించేందుకు ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకాలు చేశారు. జులై 30న ట్రంప్ భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25శాతం సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పన్నుల ఆగస్టు 7 నుంచి అమలులోకి రానుండగా.. అదనపు సుంతకాలు ఆగస్టు 27 నుంచి అమలులోకి వస్తాయి. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేస్తుందని.. తద్వారా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు సహాయపడుతుందని ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడు సంతకాలు చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం.. రష్యాపై ఉక్రెయిన్ దాడి కారణంగా మార్చి 8, 2022న కొన్ని దిగుమతులు, పెట్టుబడులను నిషేధించారు. ఏప్రిల్ 15, 2021న అమెరికా సైతం ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకాలు చేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం.. రష్యా నుంచి ముడి చమురు, పెట్రోలియం, పెట్రోలియం ఇంధనం, సంబంధిత ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడాన్ని అమెరికాలో నిషేధించారు. రెండో ఉత్తర్వు ప్రకారం.. భారతదేశంపై సుంకాలు విధించే ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులో.. భారత ప్రభుత్వం ప్రస్తుతం రష్యన్ ఫెడరేషన్ నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురును దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిసింది. వర్తించే చట్టాల ప్రకారం.. యునైటెడ్ స్టేట్స్ కస్టమ్స్ భూభాగంలో భారతదేశం నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించబడుతుంది. ఈ ఉత్తర్వులోని సెక్షన్ 3 ప్రకారం.. వినియోగం కోసం యూఎస్‌లోకి ప్రవేశించే, వినియోగం కోసం గోడౌన్ నుంచి తొలగించబడిన వస్తువులపై ఈ సుంకం వర్తిస్తుంది. ఈ అదనపు సుంకం 21 రోజుల తర్వాత అంటే ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుంది. అయితే, ఈ మినహాయింపు ఓడరేవు నుంచి నౌకలో లోడ్ చేయబడిన, తుది రవాణా మోడ్‌లో 21 రోజుల్లోపు యూఎస్‌లోకి ప్రవేశించిన వస్తువులకు వర్తిస్తుంది. ఇతర దేశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్నాయో లేదో తెలుసుకునే పనిని అధ్యక్షుడు ట్రంప్ తన వాణిజ్య మంత్రికి అప్పగించారు. ఈ దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తామని కూడా ట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ సోమవారం భారత్‌పై భారీ సుంకాలు విధిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. భారతదేశం నుంచి అమెరికాకు పంపే వస్తువులపై సుంకాలు పెద్ద మొత్తంలో పెంచబోతున్నామన్నారు. రష్యా నుంచి పెద్ద మొత్తంలో ముడి చమురును కొనుగోలు చేసి, దానిని ఇతర దేశాలకు అమ్మి, దాన్నుంచి భారీ లాభాలను ఆర్జిస్తోందని ట్రంప్ ఆరోపించారు. గత వారం ట్రంప్ భారత దిగుమతులపై 25 శాతం సుంకాన్ని.. అలాగే రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేసినందుకు ప్రతీకార సుంకాలను ప్రకటించారు.

## ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

(మొదటి తరువాయి)

కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.

## కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

(మొదటి తరువాయి)

సర్కార్ కు కనువిప్పు కలగాలని..మోడీ తల్చుకుంటే సాయంత్రాని కే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కోటా బిల్లు తేవటం చారిత్రాత్మకమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్న మొనగాడు సీఎం రేవంత్ రెడ్డి అని.. ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బీసీ కోటా బిల్లుతో మోడీ పరేషాన్లో ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు బీసీలకు రిజర్వేషన్లు అడిగితే ఏ లెక్కన అడుగుతున్నారని అన్నారు. ఇప్పుడు కుల గణన చేసి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదించామని.. ఇప్పుడు దేశంలోని బీసీలంతా తెలంగాణ వైపు.. రేవంత్ వైపు చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడినా.. తెలంగాణ వైపు చూడండి.. రేవంత్ వైపు చూడండి అని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ కోటా బిల్లులను నాలుగు మాసాలుగా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఫైర్ అయ్యారు. మోడీకి బీసీల బాధ తెలియాలనే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎప్పుడైనా పనిచేసి గెలిచారా..? ఎప్పుడూ రాముడు, హనుమంతుడు పేరు చెప్పి గెలవాలని చూస్తారని విమర్శించారు. మేము కూడా దేవుళ్లను పూజిస్తాం కానీ దేవుని పేరుతో రాజకీయం చేయం ఓట్లు- అడగమన్నారు. బీజేపీ ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తోంది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకనే ఇలాంటి సొల్లు కబుర్లు చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బీసీ అని ఓట్లేయించుకున్న బండి సంజయ్.. కిషన్ రెడ్డి మాట వింటు-న్నాడని విమర్శించారు. బీసీలకు మద్దతుగా రెడ్డిలు, బ్రాహ్మణులు, ఎస్సీలు.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చారు. కానీ తెలంగాణ బీజేపీ బీసీ నేతలకు ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**-మలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్**

**మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్ట్.06, (తరంగాలు)**
బుధవారం జిల్లాలో మలేరియా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్ జిల్లా వైద్యాధికారి డా.రవి రాథోడ్ తో కలిసి సీజనల్ వ్యాధుల నివారణపై జిల్లా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు మరియు మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పై ప్రిపేర్డ్నెస్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని, టి హబ్ దయాగ్నస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంక్,ఆకస్మికంగా పర్యటించి, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్ ఎం ఓ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జగదీశ్వర్ సంబంధిత వైద్యాధికారులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రుని, మలేరియా ల్యాబ్‌లు, బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ ని, సిబ్బంది పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా య్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ( ఫైలేరియా) ప్రోగ్రాం పై ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, బయ్యారం, గంధంపల్లి, కొత్తగూడ, ముల్కనూర్, కోమట్ల గూడెం, గంగారం సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఫైలేరియా వ్యాధుల ప్రబలితాన్ని అరికట్టేందుకు చేపట్టిన ముందస్తు చర్యలపై సమీక్షించి, సిబ్బంది సమయానికి హాజరై ప్రజలకు సేవలు అందిస్తున్న తీరును, రోగ నిర్ధారణకు ఉపయోగిస్తున్న టెస్టింగ్ కిట్లు, ఔషధాల లభ్యతను, రిజిస్టర్ల నిర్వహణను, పోర్టల్ ఎంట్రీ చేసే విధానాన్ని తాను స్వయంగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో వచ్చే రోగాల నివారణకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. ఆరోగ్యశాఖ చేపడుతున్న చర్యలకు పూర్తిగా సహకరించాలని" అన్నారు. పల్లెవాసులలో ఆరోగ్య అవగాహన పెంచేందుకు ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. అదేవిధంగా మాస్ అడ్మినిస్ట్రేషన్ ( ఫైలేరియా)జిల్లాలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (బయ్యారం, గంధంపల్లి, ముల్కనూరు,కొత్తగూడ,కోమట్ల గూడెం, గంగారం 25 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది ) తేది 10-08-2025 నుండి 25-08-2025 ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపర్డెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ జగదీశ్వర్, డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డబ్లుహెచ్ ఓ కన్సల్టెంట్ సైదులు, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, పురుషోత్తం, సబ్ యూనిట్ ఆఫీసర్,రామకృష్ణ, ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని రిజర్వాయర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి రైతులకు సాగు నిర్వహించాలి

**-గత పది సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఉప్పుగల్లు రిజర్వాయర్ తక్షణమే పూర్తి చేయాలి**
**-ఉప్పుగల్లు రిజర్వాయర్ కు అనుసంధానంగా ఉన్న ప్రధాన కెనాల్ పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సందర్శన**
**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య**



జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 6,(తరంగాలు):
గత పది సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఉప్పుగల్లు రిజర్వాయర్ను తక్షణమే పూర్తి చేసి ప్రధాన కెనాల్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉప్పుగల్ రిజర్వాయర్ నుండి పాలకుర్తి రిజర్వాయర్కు అనుసంధానంగా ఉన్న ప్రధాన కెనాల్ సందర్శించారు. అనంతరం మండల కార్యదర్శి నక్క యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూరిజర్వాయర్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తే ఉపయోగం జరుగుతుందని రైతులు ఆశించి ప్రభుత్వానికి అతి తక్కువ ధరలతో ప్రభుత్వం భూములు కొనుగోలు చేస్తే గత్యంతరం లేక నీరు సౌకర్యం వస్తే మన జీవితాలు మారుతాయి అని ఆశించారని కానీ నేటికీ ఉప్పు గల రిజర్వాయర్ అదేవిధంగా దానికి అనుసంధానంగా ఉండే పిల్ల కెనాల్ పనులు గత పది సంవత్సరాల నుండి నత్తనడకన అత్యంత నిర్లక్ష్యంగా చేస్తున్నారని కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా రిజర్వాయర్ కెనాల్ పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని లేనియెడల భూసేకరణ చట్టం 2013 ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేకపోతే నష్టపరిహారం పెంచుకునే విధంగా కోర్టుల ద్వారా పోరాడుతామని 40 లక్షలకు ఎకరం పలికే భూమిని రైతులు ఆరు లక్షలకు నాలుగు లక్షలకు సాగునీరు అందుతుంది ఏమో అని ఆశతో అందిస్తే నేటి వరకు పూర్తి చేయకపోవడం అత్యంత శోచనీయమని ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలోని పెండింగ్ రిజర్వాయర్లను ప్రాధాన్యత ప్రాతిపదికన వారు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల నాయకులు వడ్లకొండ రాజు, అన్నెపు ప్రభాకర్, పులిగిల్ల నాగరాజు,పెద్ద రాములు, వేల్పుల రవి,నరేష్,మల్లేష్ కొంతం, చందూరు అంజయ్య, వడ్లకొండ రాజయ్య, ఎల్ల గౌడ్,రవి,వేల్పుల రమేష్, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలను అభివృద్ధి చేయాలి

**కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన వరంగల్ ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 6,తరంగాలు:**
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు బుధవారం కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి వివరించారు.ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్ మరియు శౌచాలయాల కోసం 75 కోట్లు. శ్రీ భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు. చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు. భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు విధులు కేటాయించాలని కేంద్రమంత్రిని కోరారు. మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద పడుతుందని తెలియజేశారు. వారి విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకం లో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ మరియు ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కోటగుళ్ళు భవాని మాతకు రూ.5 వేలతో గాజుల వితరణ



**గణపురం, ఆగస్టు 06,తరంగాలు**
కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు భవాని మాతకు గణపురం మండల కేంద్రానికి చెందిన హరిప్రియ కంగన్ హాల్ నిర్వాహకులు సంగెపు మానస సతీష్ దంపతులు రూ.5 వేలతో గాజులను అందజేశారు. శ్రావణమాసం సందర్భంగా నూతన గృహప్రవేశాన్ని పురస్కరించుకొని సతీష్, మానస దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. భవాని మాతకు గాజులను అందజేసిన సతీష్ మానస దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# తాళ్లపూసపల్లి గ్రామంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలి

**సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిపి, కార్యాలయం ముందు ధర్నా..**



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు.06, (తరంగాలు)**
బుధవారం రోజున కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి,మాదాసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడమైనది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి కాలువలు శుభ్రం చేయాలని, తీసిన చెత్తను వెంటనే తొలగించాలని, సైడు కాలువల వెంబడి గడ్డిని, పిచ్చి మొక్కలను తొలగించి సైడ్ కాలువల వెంబడి దోమల మందు బీజింగ్ పౌడర్ చల్లాలని, మురుగు నీరు నిల్వ ఉన్నచోట్ల దూలమందు పిచికారి చేయాలని,అదే విధంగా గ్రామంలో వీధిలైట్లు వెలగనిచోట్ల తక్షణమే వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి. నాగలక్ష్మి కి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని అధికారికి ఇవ్వడ మైనది. ఈ కార్యక్రమంలో తులసి మొగ్గ శేఖర్ , జాన్ పాటి జ్యోతి, గండ్రకోట స్వప్న, కల్పన మేకల చిన్న లక్ష్మి, గుర్రాల అనూష ,దొంతర బోయిన సరిత ,పొన్నాల జ్యోతి ,తులసి మొగ్గ కవిత ,మండల రామస్వామి, భద్రమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్ర వెంకట్ రెడ్డి భౌతిక దేహానికి నివాళులర్పించిన

**కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**





వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 6, తరంగాలు : అనారోగ్యంతో మృతి చెందిన కర్ర వెంకటరెడ్డి భౌతిక దేహానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వర్ధన్నపేట మండలం రామారం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కర్ర వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మృతుడి నివాసానికి వెళ్లి వెంకట్ రెడ్డి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం మాట్లాడుతూ వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ మాజీ సర్పంచ్ పెంచికాల కుమార స్వామి, రామారం గ్రామ మాజీ సర్పంచ్ కుల్లా వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మురళి, ఉప్పరపల్లి గ్రామ నీటి తీర్వ సంఘం మాజీ చైర్మన్ కరిమిళ్ల సంపత్ రావు, మాజీ ఎంపీటీసీ భూషబోయిన సంపత్ యాదవ్, సోమిరెడ్డి, యాకయ్య , శ్రీనివాస్ రెడ్డి ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అమీనాపురంలో అంగరంగ వైభోగంగా బోనాల పండుగ

**ముత్యాలమ్మ కు బోనాలు సమర్పించిన మొక్కులు చెల్లించిన భక్తులు**





**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు.06, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అమీనాపురంలో శ్రావణమాసం వచ్చిందంటే మొట్టమొదటిసారి ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి చల్లగా దీవించు తల్లి అంటూ మొక్కులు చెల్లించుకుంటారు భక్తులు. అంతేకాక ముత్యాలమ్మ తల్లిని నగలతో అలంకరించి, తొలిబోనం సమర్పిస్తారు.ఆ తర్వాత భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఎంతో అంగరంగ వైభవంగా జరిగిన ఈ పండుగ వేడుకల్లో కేసముద్రం మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి,ఎస్సై మురళీధర్ రాజ్, రెండో ఎస్ ఐ కరుణాకర్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పురం రాజమణి రమేష్ ,కల్లెం శ్రీనివాస్ రెడ్డి,పాయిరాల శరత్ యాదవ్,ప్రభాకర్ నాగరాజ్,లింగాల నేతాజీ, నాగేంద్రబాబు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వల మోడల్ స్కూల్లో సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

**హాజరైన రూరల్ సీఐ సిఐ సర్వయ్య**




**మహబూబాబాద్., ప్రతినిధి, ఆగస్టు. 06, (తరంగాలు)**
కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ నందు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిధిగా హాజరైన కేసముద్రం సీఐ సర్వయ్య మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ మోసం బాగా జరుగుతున్నాయని అన్నారు. ఎవరికి ఓటిపి చెప్పవద్దని, చిన్న చిన్న లోన్స్ యాప్ ద్వారా తీసుకోకూడదని, ముఖ్యంగా అమ్మాయిలు ఇంస్టాగ్రామ్ లో వాట్సాప్ లో డీపీగా మీ ఫోటోలు పెట్టకూడదని సూచించారు.విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉండి నైతిక విలువలు సంపాదించాలన్నారు. విద్యార్థులు వారి గురువులకు, తల్లిదండ్రులకు పేరు తెప్పించాలి అని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్, నరేష్, ఉపాధ్యాయులు వీరబాబు, యాకయ్య, కృష్ణ, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్, చంద్రశేఖర్,సోమయ్య,సురేందర్,నరసయ్య,దుర్గాప్రసాద్,ఫిజికల్ డైరెక్టర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, ఆగస్టు 6, (తరంగాలు):**
ప్రభుత్వ జూనియర్ కళాశాల జఫర్గడ్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భుక్య రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉద్యమాలలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గ నిర్దేశకులుగా ఉద్యమాన్ని ముందుండి నడిపించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్ అనే లక్ష్యం తో కృషి చేశారు. నీళ్ల పంపిణీలో, నిధుల పంపిణీలో, ఉద్యోగాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయానికి ఎదిరించి తన ప్ర11సంగాలతో విశ్లేషణ వ్యాసాలతో ప్రజలందరిని ఉద్యమం వైపు మళ్ళించడం జరిగింది. అంతేగాక తొలి దశ మరియు మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తను చేసిన కృషికి ఫలితంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక జిల్లాకు జయశంకర్ భూపాలపల్లి అని పేరు పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జనన ధ్రువీకరణ పత్రం కు దరఖాస్తు చేసుకుంటే మరణ ధ్రువీకరణ పత్రం ఇచ్చారు







**-కూసుమంచి ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది నిర్వాకం.**
**-ఇదేమని అడిగితే ఇది ఇచ్చుడే ఎక్కువ.. ఇంకా మాట్లాడితే బయటికి పంపిస్తానని బెదిరింపు.**
**-నెలలకు నెలలుగా తిప్పుకుని చనిపోయినట్లుగా ధ్రువీకరిస్తారా..?**
**-సిబ్బంది ప్రవర్తనపై పెదవివిరుస్తున్న మండల ప్రజలు**
**-నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలకై డిమాండ్..**
**-పొరపాటు ఎక్కడ జరిగిందో..సరిచేసుకుంటాం తహసీల్దార్ రవికుమార్..**

**పాలేరు ఆర్సీ,06 ఆగస్టు ( తరంగాలు) :**
జనన ధ్రువీకరణ పత్రానికి దరఖాస్తు చేసుకుంటే మరణ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసిన ఘటన కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. ఇదేమని అడిగితే సమాధానం కూడా సరిగా చెప్పకపోగా ఇది ఇచ్చుడే ఎక్కువ... ఎక్కువ మాట్లాడితే బయటికి పంపిస్తానని సదరు బాలిక తల్లిని అన్నట్లు బాధితులు వాపోతున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు.. కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన కడారి ఉపేందర్, లక్ష్మి (మమత) దంపతులు. లక్ష్మి (మమత) కి 2022 నవంబర్ 12న కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులో ఆడబిడ్డ జన్మించింది. దీంతో బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రానికి సంబంధిత పత్రాలన్నీ తీసుకుని దరఖాస్తు చేసుకున్నారు. తహసీల్దర్ కార్యాలయం సిబ్బంది తమవద్ద ఏ డీటెయిల్స్ ఆన్ లైన్ లో లేవని తెలపడంతో, తమ కూతురు కడారి మాదవిద్యకు ఆధార్ కార్డు తీయించాలంటే జనన ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో కూసుమంచి పంచాయతీ కార్యదర్శిని కూడా సంప్రదించి విషయం తెలపగా పంచాయతీ కార్యదర్శి ఇంకా మావద్దకు వివరాలు రాలేదు, మీ ఫోన్ నంబర్ ఇవ్వండి మేమే మీకు కాల్ చేసి విషయం తెలుపుతామని చెప్పారు. దీంతో కొన్ని రోజుల తరువాత మళ్లీ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగీతిరిగీ విసుగు చెందారు. ప్రభుత్వ ఆసుపత్రి కాన్పు సర్టిఫికెట్ ఉన్నా..అధికారులు నమోదు చేయకుండా కాలయాపన చేశారు. ఇంత జరిగాక ఆగస్టు నాలుగు తేదీన సదరు మహిళ మరలా తహసీల్దార్ కార్యాలయంకు వచ్చి తమ కూతురుకు సంబంధించిన జనన ధ్రువీకరణ సర్టిఫికెట్ అడగగా..సంబంధిత విభాగం చూసే కార్యాలయంలో విధులు నిర్వర్తించే గువ్వల వెంకటేశ్వర్లు సర్టిఫికెట్ సదరు మహిళకు అందజేశారు. అక్కడినుంచి సదరు మహిళ ఆ సర్టిఫికెట్ తీసుకుని ఫొటో తీసి తమ బంధువులకు పంపించగా, వారు ఆ సర్టిఫికెట్ పరిశీలించి అవాక్కయ్యారు. తమకూతురు మాదవిద్యకు జనన ధ్రువీకరణ పత్రం వచ్చిందని సంతోషపడ్డ దంపతులకు ఆ ఆనందం కొన్నినిమిషాలే మిగిలింది. తమ బంధువులు ఇదేంటి పిల్లకు డెత్ సర్టిఫికెట్ మంజూరైంది...మీరు చూడకుండా ఎలా తీసుకున్నారని ప్రశ్నించగా వెంటనే సందరు ఉద్యోగి వద్దకు వెళ్లి నిలదీశారు. వెంటనే గువ్వల వెంకటేశ్వర్లు సదరు మహిళ చేతిలో ఉన్న సర్టిఫికెట్ గుంజుకుని ఆమె ఎదుటే చింపి పడేశాడు. మరలా కంప్యూటర్ లో ఏదో సరిచేసి మరొక సర్టిఫికెట్ అందివ్వబోగా వారు తీసుకోకుండా ఇదేంటి ఇలా ఎలా ఇస్తారని ప్రశ్నించగా ఇది ఇవ్వడమే ఎక్కవ..మరీ ఎక్కవ మాట్లాడితే బయటికి పంపిస్తా..అంటూ దురుసుగా మాట్లాడారని బాధిత మహిళ వాపోయింది.

**ఆసుపత్రి వివరాలు లేవంటే పట్టించుకోలేదు..**
మంజూరైన సర్టిఫికెట్లో బాలిక ఎక్కడ జన్మించిందో వివరాలు లేవని, ఆ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తేనే ఆధార్ కార్డు రావడానికి అవకాశం ఉంటుందని సదరు మహిళ వారించినా పట్టించుకోకుండా సదరు ఉద్యోగి మహిళ అని కూడా చూడకుండా ' ఏ బయటికి వెళ్లు...ఏదైనా ఉంటే తహసీల్దార్ ను అడుక్కోపో..అని దబాయించి సమాధానం చెప్పడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

**తహసీల్దార్ వివరణ..**
ఇదే విషయంపై కూసుమంచి తహసీల్దార్ రవికుమార్ ను ఫోన్ లో వివరణ కోరగా బర్త్ సర్టిఫికెట్ అని రావాల్సిన చోట డెత్ అని పొరపాటున వచ్చిందని సిబ్బంది తెలిపారన్నారు. తాను బుధవారం కోర్టు పనిమీద కార్యాలయానికి రాలేదని, గురువారం దరఖాస్తు దారులను పిలిపించి సరిచేసి అందిస్తామని తెలిపారు.

# మాజీ ఎం ఎల్ సి కొండా మురళీధర్ రావు ని కలిసిన ఆరెకటిక కులస్తులు....





**వరంగల్ టౌన్, ఆగస్టు 6, తరంగాలు:**
వరంగల్ పట్టణ ఆరెకటిక అధ్యక్షులు జమాల్పూర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆరెకటిక కుల బాంధవుల సమక్షంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఏం ఎల్ సి కొండా మురళీధర్ రావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఆరెకటిక కులస్తుల సమస్యలు మరియు వారు పడుతున్నటువంటి ఇబ్బందులను ఎం ఎల్ సి కొండా మురళీధర్ రావు కి వివరించడం జరిగింది. వరంగల్ నగరంలో ఆరెకటిక కులస్తులకు ఎటువంటి కమిటీ హాల్ కానీ ఎటువంటి సదుపాయాలు కానీ లేవని కొండా మురళీధర్ రావుకి వివరించడం జరిగింది. కాశీబుగ్గ గిర్మాజీపేట్ లో ఉన్నటువంటి కమేల ( జంతు వదశాల ) కలదు అట్టి స్థలం గత కొన్ని దశాబ్దాలుగా ఆరెకటిక కులస్తుల ఆధ్వర్యంలో ఉంది అని దానిలో ఒక కమిటీ హాల్ నిర్మించవలసిందిగా వారిని కోరుకున్నారు. అందుకుగాను ఎం ఎల్ సి కొండా మురళీధర్ రావు సానుకూలంగా స్పందిస్తూ వారి యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరిస్తారని కమిటీ హాల్ ను తక్షణమే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఆరెకటిక కులస్తులకు హామీ ఇవ్వడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆరెకటిక కుల అధ్యక్షులు జమాల్పూర్ సత్యనారాయణ మరియు గోగికార్ సత్యనారాయణ, గోగికార్ కృష్ణ కుమార్, కమిల్కార్ క్రాంతి, గోగికార్ కిరణ్, మురార్ కార్ చంద్రమోహన్, గోగికార్ శ్రవణ్ కుమార్, టింగిల్ కార్ నందు , గోగికార్ రాజు, కమిల్ కార్ శ్రీను, రావులకార్ సదానందం, రావుల కార్ శ్రీకాంత్, టింగిల్ కార్ అనిల్, వాన్ కార్ యాదిలాల్, జమాల్పూర్ నవీన్ , జీవన్, సుధాకర్, టింగిల్ కార్ బాలాజీ , ఈశ్వర్ లాల్ , సజన్ లాల్, అమర్నాథ్, గోగికార్ కిషోర్ , మరియు తదితర స్వజాతి బంధువులు పాల్గొనడం జరిగింది.

# ఈనెల 10న ముత్యాలమ్మ తల్లి బోనాలు

**కార్యక్రమాలను పరిశీలించిన ప్రసన్న రాణి**

**మహబూబాబాద్., ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు 06, (తరంగాలు)**
కేసముద్రం స్టేషన్ లో 10.08.2025 నాడు జరగబోయే ముత్యాలమ్మ తల్లి బోనాల సందర్భంగా ముత్యాలమ్మ గుడిని కమిషనర్ ప్రసన్న రాణి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు అందరుసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు చెల్లించి, సిబ్బంది కి గుడి చుట్టు శుభ్రంగా ఉంచాలని, 10.08.2026 ఆదివారం రోజు పోతురాజు వేషాలతో శివశక్తులతో కళాకారులతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ముత్యాలమ్మ కమిటీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, ముత్యాలశివకుమార్,మాజీ వార్డ్ మెంబర్ బాలునాయక్,బాదావత్ సుమన్,మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**-ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలను అభివృద్ధి చేయాలంటూ కేంద్ర మంత్రి వినతి పత్రం అందజేసిన ఎంపీ,ఎమ్మెల్యేలు**

**-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్**

**-ప్రసాద్ పథకం కింద వరంగల్ ఆలయాల పునరుద్ధరణకు కేంద్ర మంత్రి హామీ**

**న్యూడిల్లీ, ఆగస్టు 6,తరంగాలు :**
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్ మరియు శౌచాలయాల కోసం 75 కోట్లు. శ్రీ భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు. చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు. భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు విధులు కేటాయించాలని ఎంపీ కేంద్రమంత్రి కోరారు. మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద పడుతుందని తెలియజేశారు.
వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకం లో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యేలు కేంద్రమంత్రకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భూ భారతి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి





**-నెక్కొండ,పర్వతగిరి తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**పర్వతగిరి/నెక్కొండఆగస్టు 6,తరంగాలు :**
భూ భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం నెక్కొండ, పర్వతగిరి మండల తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి, భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు.భూభారతి దరఖాస్తులు పరిశీలించుటకు గడువు ఆగస్టు 15 గా ప్రభుత్వం నిర్ణయించిన మేరకు భూభారతి సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి గురువారం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం అటెండెన్స్ పరిశీలించి కార్యాలయంలో పర్సనల్ రిజిస్టర్స్ మూమెంట్ రిజిస్టర్ నిర్వహించాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ తాసిల్దార్లకు సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలు వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారా నీళ్లు, వరంగల్ నర్సంపేట్ డి ఎ వో లు, ఫణి కుమార్, డిటిడిఓ సౌజన్య, నెక్కొండ తహసిల్దార్ రాజకుమార్, పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి తదితరులు వారి వెంట ఉన్నారు.

# మక్కా యాత్రికులకు సన్మానించిన మాజీ కౌన్సిలర్

**ఆగస్టు 6 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణం నుంచి పవిత్ర మక్కా యాత్రకు వెళ్తున్న వారిని బుధవారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజీయా మక్బూల్ తన నివాసంలో భోజన ఆతిథ్యం ఇచ్చి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మక్కాలో కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలని మక్కా యాత్రికులను కోరినట్లు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నాజియా మక్బూల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ షానవాజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చంద్రకాంత్ రెడ్డి, ముస్లీం మైనారిటీ నాయకులు పప్పు,ఇంతియాజ్ ఖాన్, సలీం,నిరంజన్ పాషా,



మహమూద్,ఖాజ,జమీర్, తదితరులు పాల్గొన్నారు.

# గట్టికల్ లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ







**రాయపర్తి, ఆగస్టు 6,తరంగాలు :**
రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా మాజీ సర్పంచ్ చెవ్వ కాశీనాదం అధ్వర్యంలోకోరిన కోరికలు తీర్చే గ్రామ దేవత పోచమ్మ తల్లి శ్రావణమాస బోనాలు ఘనంగా జరిగాయి.భక్తులు అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, గ్రామ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ పార్టీ అద్యక్షులు,బీఆర్ఎస్ నాయకులు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన

**కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**



**వర్ధన్నపేట ప్రతినిధి,ఆగస్టు 6,తరంగాలు :**
నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరయ్యారు.వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన శ్రీరాం చంద్రయ్య హన్మకొండలో నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ కార్యక్రమానికి కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ నీటి తీర్వ సంఘం మాజీ చైర్మన్ కరిమిళ్ల సంపత్ రావు, మాజీ ఎంపీటీసీ భూషబోయిన సంపత్ యాదవ్, సమ్మెట శ్రీనివాస్, మార్త సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ సాధన కోసం మరో ఉద్యమం చేయాలి

**కేంద్రం మెడలు వంచాలి..**

**ఢిల్లీ జంతర్ మంతర్ మహా ధర్నా లో ఎమ్మెల్యే మురళీ నాయక్.**






**మహబూబాబాద్., ప్రతినిధి, ఆగస్టు.06, ( తరంగాలు)**
బీసీలకు హక్కుగా రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్రాన్ని ఒప్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మురళీ నాయక్ పిలుపునిచ్చారు.ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన మహా ధర్నాలో ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా మురళీ నాయక్ మాట్లాడుతూ బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేకుండా సమాజానికి న్యాయం జరగదని,రిజర్వేషన్ల విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. బీసీలకు సమగ్ర రిజర్వేషన్ లభించే వరకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్నికొనసాగిస్తామన్నారు.మోడీ మెడలు వంచించే స్థాయిలో ఉద్యమం అవసరమని, జాతీయ స్థాయిలో బీసీలకు సంఘటితంగా పోరాటంచేయాలంటూపిలుపునిచ్చారు.రేవంత్ సర్కార్ కేబినెట్ లో బీజేపీ ఎమ్మెల్యే ల సంతకాలతో 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ తీర్మానం చేసి ,కేంద్రం కు పంపిన నేటికి ఆమోదం లభించలేదని, బిసిల ద్రోహిగా బీజేపీ పార్టీ మిగిలిపోతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మహబూబాబాద్ నియోజక వర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# విద్యుత్ మీటర్ల దొంగలు అరెస్టు..

**- 7మోటార్లు, 3టైర్లు, 3 ద్విచక్రవాహనాలు, 14కేజీల రాగివైరు స్వాధీనం**

**- వివరాలు వెల్లడించిన ఎస్సై నాగరాజు..**



**పాలేరు ఆర్సీ,06 ఆగస్టు (తరంగాలు) :** రైతుల వ్యవసాయ మోటార్లు దొంగతనం చేసే ముఠాను దొరకబట్టి రిమాండ్ కు తరలించినట్లు కూసుమంచి మండల ఎస్సై నాగరాజు తెలిపారు. బుధవారం ఆయన మీడియాకు విడుదల చేసిన వివరాలలో బుధవారం ఉదయం కూసుమంచి, నానుతండా రహదారిలో శివాలయంవద్ద వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు, మూడు ద్విచక్రవాహనాలపై వస్తూ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా, సిబ్బంది వెంటనే అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిలో పుట్ట నరేష్, వెంకటాపురం పోచారం, యాట రాజు వెంకటాపురం పోచారం, నిమ్మల రమేష్, వెంకటాపురం పోచారం, కూసుమంచి మండలం వీరిని విచారించగా కరెంటు మోటార్లు, వాహనం టైర్లు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. ఈశ్వరమాదారంలో దొంగతనం చేసిన 5 కరెంటు మోటార్లు, హట్యా తండ పరిధిలోని పాలేరు చిన్న కాలువ మీద 7మోటార్లు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 14 కేజీల కాపర్ వైర్, 7 కరెంటు మోటార్లు, 3 టైర్లు వారు దొంగతనానికి ఉపయోగించిన 3 మోటార్ సైకిల్ స్వాధీనపర్చుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపామని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్న సిబ్బందిని ఎస్సై నాగరాజు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.

# ముత్యాలమ్మ తల్లి.... బోనాల జాతర

**కేసముద్రంలో ముత్యాలమ్మ కు బోనాలు సమర్పించిన అమ్మవారి భక్తులు**





**మహబూబాబాద్,ప్రతినిధి,కేసముద్రం, ఆగస్టు 06, (తరంగాలు)** శ్రావణమాసం వచ్చిందంటే మొట్టమొదటి పండుగ అమ్మవారికి బోనం. చీర సారె సమర్పించడం ఆనవాయితీ, ముత్యాలమ్మ తల్లికి చేరే సరే బోనం సమర్పించి తమ కుటుంబాన్ని పిల్ల పాపలను ఆయురారోగ్యాలతో చల్లగా దీవించు తల్లి అంటూ మొక్కులు చెల్లించుకున్న కేసముద్రం గ్రామ ప్రజలు మొదట అమ్మవారికి చీరే సారే కేసముద్ర విశ్వబ్రాహ్మణ మహిళా భక్తులు అమ్మవారిని అలంకరణ చేసి అమ్మవారికి చేరే సారే సమర్పించిన అనంతరం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున డప్పు సప్పులతో బ్యాండు మేళాలతో కళాకారుల ఆటపాటలతో శివసత్తుల పూనకాలతో అమ్మవారికి బోనం సమర్పించే ఘట్టం చూడటానికి రెండు కళ్ళు చాలవు అన్నట్టుగా కే సముద్రం గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో బోనాల జాతరలో పాల్గొని కుల మత భేదాలు లేవని నిరూపించే విధంగా గ్రామ ప్రజలు అందరూ ఈ బోనాల జాతరలో పాలుపంచుకున్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధన మహాధర్నా లో పాల్గొన్న ఎంపీ బలరాం నాయక్



**మహబూబాబాద్.,ప్రతినిధి, ఆగస్టు. 06,(తరంగాలు)** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం నేడు ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నా జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఏఐసీసీ నాయకురాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమా అవినీతి రాజయ్య కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు లేదు

**-రాజయ్య పై ప్రజల తిరుగుబాటు తప్పదు**

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు**



**రఘునాథపల్లి, 6(తరంగాలు న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్గన్పూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధమ స్థానంలో ఉండేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీ విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజయ్యకు లేదని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ అన్నారు.బుధవారం స్థానిక ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కడియం శ్రీహరిని విమర్శించే నైతిక విలువ మీకు లేదని మీ పై ప్రజలు అగ్రంతో ఉన్నారని తరిమి కొడతారని వారు హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని కాంగ్రెస్ నాయకుల ఇంటి చుట్టూ తిరిగినప్పుడు గాంధీభవన్ ముందు మహిళలు ధర్నాలు చేసిన విషయం మర్చిపోయావా అని అన్నారు.అవినీతి చక్రవర్తి రాజయ్య ఇప్పటికైనా పద్ధతి మార్చుకో లేకపోతే ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని వారు అన్నారు.కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాక స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 1000 కోట్లతో అభివృద్ధి పనులు తెచ్చారని జరిగే అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానుకోవాలని వారన్నారు. అభివృద్ధికి సలహాలు ఇస్తే బాగుంటది తప్ప విమర్శలు చేస్తే మేము కూడా మీపై విమర్శలు చేసే పరిస్థితి వచ్చిందని వారు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మీరు ఎక్కడైనా అభివృద్ధి చేశారా అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం మేము చేసిన అభివృద్ధి ఏమిటో మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసని మేము ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి సిద్ధమని వారు అన్నారు. రాజయ్య తీరు బాగాలేదని ప్రజలు అంటున్నారు.రాజయ్య ఎంబడుండే నాయకులు ఎవరికి కూడా ప్రజలలో మంచి పేరు లేదని, కడియం శ్రీహరి కడిగిన బంగారం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, కొయ్యడ ప్రభాకర్, గొరిగి రవి,నామాల బుచ్చయ్య,కడారి రవి, ఎండి భాష్ మియా, ఈశ్వరయ్య, లక్ష్మారెడ్డి, తోటకూరి రమేష్, కొమురెల్లి, మూడు ధర్మ, సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాదుల నీటిని గణప సముద్రానికి తరలించాలి





**-ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి**

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు**



**గణపురం, ఆగస్టు 06 తరంగాలు:** రామప్ప నుండి దేవాదుల నీటిని గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు నీటి మట్టాన్ని బి ఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్ లో సరైన వర్షాలు పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రస్తుతం సరస్సులో కేవలం 15 అడుగుల నీరు మాత్రమే నిల్వ ఉందని ప్రతిరోజు మిషన్ భగీరథ పథకం ద్వారా నాలుగు మండలాలకు నీటిని తరలిస్తుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ వర్షాకాలం సీజన్ లో ఇప్పటివరకు భారీ వర్షాలు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అడపాదడప పడ్డ వర్షాలకు రైతులు నాట్లు వేసుకొని సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటిమట్టం కనీసం 15 రోజులకు కూడా సరిపోయే పరిస్థితి లేదని ఇప్పటికే రైతాంగం వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి మరి నాట్లు వేసి నష్టపోయే పరిస్థితి కనిపిస్తుందన్నారు. రైతుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దేవాదుల నీటిని రామప్ప సరస్సు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భూపాలపల్లి మాజీ కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మండల అశోక్ రెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, బైరగాని కుమార్ స్వామి,కట్ల శంకరయ్య, గాజర్ల చింటూ గౌడ్, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జానపద సాంస్కృతిక పండుగ తీజ్...








**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...**

**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 06,(తరంగాలు)** బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలువల యందు తీజ్ పండుగ ఉత్సవాలు ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు రాజ కొండ ఏకాంబరం అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా కేసముద్రం అగ్రికల్చరల్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, హాజరై మాట్లాడుతూ తీజ్ పండుగ గిరిజన సంప్రదాయ పండుగని, సాంఘిక సామరస్యానికి ప్రతీక, ప్రకృతి ప్రేమకు నిదర్శనం అని, ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గిరిజన మహిళలు సాంప్రదాయంగా ఈ పండగ జరుపుకుంటున్నారని, పాఠశాలలో కూడా సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేం ట్రస్ట్ ద్వారా డైరీలు అందజేయడం జరిగింది. రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికను పెంపొందించుకోవడానికి చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు కూడా అవసరమని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సాధ్యపడుతుందని అన్నారు. ఇంకాఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గండి శ్రీను, బాలకృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, బెతిసత్యనారాయణ, టి.సదానందం, వి.నాగేందర్, ఆర్ బిక్షపతి, ఎంయాకాంబరం, బి.రాజేంద్రచారి, బి.బాలశివరెడ్డి, కే రాములు, ఏం శ్రీనివాస్ కే పార్వతి, ఎండి జుబేర్ అలీ, వి రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్. జి నాగరాజు, ఏ లింగయ్య, రాధా, సిఆర్పి ఉదయ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు,

# ఆచార్య జయ శంకర్ త్యాగం చిరస్మరణీయం





**-తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోతు రవినాయక్**

**కురవి,ఆగస్టు 06,తరంగాలు:** తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా అలు పెరుగని పోరాటం సాగించిన ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ సార్ త్యాగం చిరస్మరణీయమని తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. బుధవారం కురవి మండల కేంద్రంలో ఆచార్య జయశంకర్ సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వారి త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోతు రవినాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించి, తన జీవితాన్నే త్యాగం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ నిర్మాణం లో జయశంకర్ సార్ పాత్ర అనిర్వచనీయమైనదని అన్నారు. పుట్టుక నాది చావు నాది కాని నా బ్రతుకంతా తెలంగాణది అని ఎలుగెత్తి చాటిన గొప్ప నాయకుడు సార్ అంటూ కితాబిచ్చారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న సబ్బండ కులాలను, అన్ని వర్గాలను, అన్ని రకాల వ్యక్తులను, శక్తులను తన మేధస్సుతో ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని మహోన్నతమైన స్థానంలో నిలబెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో నిర్విరామంగా కృషిచేసిన జయశంకర్ సార్ త్యాగాలను వారి స్ఫూర్తిని నేటితరం యువకులు గుర్తుంచుకొని వారి స్ఫూర్తిని తర్వాతి తరాల వారికి అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కిన్నెర మల్లయ్య,బండి దీపక్ గౌడ్, జాగృతి జిల్లా నాయకులు పేర్ల గణేష్, మాజీ ఎంపీటీసీ చిన్నం భాస్కర్,మంద కృష్ణ, అయిలీ వీరేందర్, బుడిగే మధు, భూక్య శ్రీనివాస్, శ్రీశైలం,కృపాకర్, హాథీరామ్,మోడెమ్ రాంబాబు,మంద సంతోష్, రడం ఉపేందర్,ఎల్దీ విజయ్, ఐలి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 6,తరంగాలు :** తెలంగాణ ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పి,బిజెపికి అండగా నిలవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ప్రజలను కోరారు. బుధవారం బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ కేంద్రంలో ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్ధన్నపేట మండల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని గ్రామంలోని బూత్ నెంబర్ 223, 224 లో గడప గడపకూ బిజెపి సందేశాన్ని చేరవేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబారి గోకే వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, కనుకుంట రంజిత్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు నాంపల్లి యాకన్న, బూత్ అధ్యక్షులు సంతోష్, ఎల్ల స్వామి, బీజేవైఎం మండల నాయకులు పవన్ మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**నిర్వాహకులు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి.**



**కల్లూరు ఆగస్టు 06,తరంగాలు:** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అంటూ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి అన్నారు. కల్లూరు వ్యవసాయ మార్కెట్ నందు బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి మరియు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నీరజా మాట్లాడుతూ.. ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్మరించారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా, వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని ఏఎంసీ చైర్మన్ అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, వారి ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, పెద్ద బోయిన శ్రీనివాసరావు, తురాబ్ అలీ, తాళ్లూరి రమేష్, రాచబోయిన శ్రీను, బైర్ల కాంతారావు, తోట సుబ్బారావు, శీలం నాగిరెడ్డి, ఉస్మాన్, పసుపులేటి శ్రీనివాసరావు, ఉబ్బన కరుణాకర్, గురవయ్య, పుల్లా చారి, రేపాకుల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన రాష్ట్ర స్థాయి జూడో పోటీలు

**రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షుడు బైరబోయిన కైలాస్ యాదవ్ వెల్లడి**



వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 6,తరంగాలు : తెలంగాణ జూడో సంఘం సహకారంతో వరంగల్ జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్షిప్ పోటీలు బుధవారం ముగిసాయని రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షుడు భైరబోయిన కైలాస్ యాదవ్ మీడియాకు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ కు చెందిన జాతీయ స్థాయి జూడో క్రీడాకారుడు,ప్రముఖ వ్యాపారవేత్త న్యాయవాది శ్యామ్ అగర్వాల్ హాజరై గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు,మెడల్స్ ట్రోఫీలు అందజేశారు. ఈ జూడో పోటీల్లో 33 జిల్లాల నుండి 480 మంది క్రీడాకారులు సబ్ జూనియర్ క్యాడెట్ విభాగంలో పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్,12వ డివిజన్ కార్పొరేటర్ కావేటి కవిత రాజుయాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.అజీజ్, కోశాధికారి రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సోమరాజు కోశాధికారి సతీష్,జూడో సంఘం ప్రతినిధులు సంతోష్,వీరస్వామి, నిశాంత్,సాయిరాం, నాగరాజు,కిరణ్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారి తీరుపై గ్రామస్తులు ఆగ్రహం..!

**-ప్రజల సమస్యలకు తీర్చే అధికారే సమస్య తెచ్చి పెడితే ఎలా అని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు...!**

**-విద్యుత్ అధికారి నిర్లక్ష్య ధోరణి మూలంగా ప్రజలకు పొంచి ఉన్న ప్రమాదం...!**

**-గ్రామ స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్ కు వినతిపత్రం సమర్పణ...**



**పాపన్నపేట,ఆగస్టు 06,తరంగాలు:** ప్రజల సమస్యలు తీర్చవలసిన మండల విద్యుత్ అధికారి ప్రజలకు సమస్య తెచ్చి పెడితే ఎలా అని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు...! మండల విద్యుత్ అధికారి తీరుపై గ్రామస్తులు ఆగ్రహం...! విద్యుత్ అధికారి నిర్లక్ష్య ధోరణి మూలంగా ప్రమాదం జరిగితే ఎలా...మండల పరిధిలోని కుర్తివాడ గ్రామ మెయిన్ రోడ్డు నుండి నూతనంగా వెళుతున్న 33 కెవి విద్యుత్తు లైనుకు సంబంధించిన ఏబీ స్విచ్ కుర్తివాడ బస్టాండ్ ఎదురుగా బిగిస్తున్నందున విద్యుత్ సంబంధించిన ఏబి స్విచ్ తో కుర్తివాడ, దౌలాపూర్, గ్రామాలకు చెందిన ప్రజలు కు, మరియు కళాశాలకు వెళ్లే విద్యార్థులకు ఏబి స్విచ్ ద్వార ప్రమాదం జరిగే అవకాశం ఉందని వేరే చోటికి మార్చాలని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మండల విద్యుత్ అధికారిని చరవాణిలో సాంప్రదించగా. గత రెండు నెలల క్రితమే లైన్ వేయడం జరిగిందని అప్పుడు గ్రామస్తులు ఏం చేశారని ఇప్పుడు మార్చడం కుదరని అహంకార పూరితంగా తెలపడంతో విద్యుత్ అధికారి తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజల సమస్యలు తీర్చవలసిన విద్యుత్ అధికారి సమస్య తెచ్చి పెడుతుండడంతో ప్రశ్నిస్తున్న గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తపరచడమెంటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు... కాగా సమస్య పరిష్కరించాలని కోరుతూ గ్రామ స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ సతీష్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు

# కురవి మండలంలో పర్యటించిన జిల్లా వ్యవసాయ అధికారి





కురవి, ఆగస్టు 6,తరంగాలు : కురవి మండల కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విస్తృతంగా పర్యటించారు. మోదుగుల గూడెం లోని పౌల్ట్రీ ఫామ్ తో పాటు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల సంతకాలు తీసుకున్న తర్వాత మాత్రమే వారికి ఎరువులు అమ్మాలని, ఎరువుల అమ్మకాలు ఈ పాస్ మిషన్ ద్వారానే చేయాలని ఆదేశించారు. అక్కడ ఉన్నయూరియా నిల్వలను ఈపాస్ మిషన్లతో సరిపోల్చి తేడాలు ఉన్నాయెడల చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. అదేవిధంగా సొసైటీ పరిధిలో గలిగిన కొంతమంది రైతులతో ఆమె ముచ్చటిస్తూ మనం వాడే యూరియాలో దాదాపు 35శాతం యూరియా గాలిలో కలిసిపోవడానికి,నీళ్లలో కరిగి వృధాగా పోతుంది కాబట్టి మనము యూరియా వాడకాన్ని తగ్గించాలని ఒక పంటకు వేసే డోసులలో కనీసం ఒకడోస్ అయినా సరే నానో యూరియాతో ప్రత్యామ్నాయంగా తీసుకున్నట్లయితే యూరియా కొరతను అతిక్రమించవచ్చని అలాగే అధిక ధరలపై ఎవరైనా అమ్మినట్లయితే నేరుగా ఆమెకి ఫిర్యాదు చేయాలని రైతులను కోరారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు, సీఈఓ జితేందర్, శ్రీపాల్, రాధాకృష్ణ మరియు పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం..



**ఆర్మూర్,ఆగస్టు 06,తరంగాలు:** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన దాసరి దయానంద్ గత 5 రోజుల క్రితం అనారోగ్యంతో నిజామాబాద్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మండల గౌడ సంఘం అధ్యక్షుడు,సంఘ సేవకుడు చేపూర్ గ్రామానికి చెందిన గడ్డమీది లింగం గౌడ్, దాసరి దయానంద్ కు తనవంతుగా 10,000 వెయ్యిల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దయానంద్ కుటుంబ సభ్యులు వారి సంఘ సభ్యులు గ్రామస్తులు లింగం గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. లింగంగౌడ్ చేపూర్ గ్రామంలో ప్రతి ఒక్కరికి ఏదో విధంగా సహాయం చేస్తూనే ఉంటాడని తన స్నేహితులు తెలిపారు. చేపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ పెట్టించడం జరిగిందని, ఇదేవిధంగా అనారోగ్యంతో ఇంటి పెద్ద మొదలైన వారు చనిపోయిన సందర్భంలో కూడా ఆర్థిక సహాయం చేశారని,దుబాయిలో తప్పిపోయిన బట్టు నాగరాజు కుటుంబానికి కూడా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. చేపూర గ్రామస్తులు లింగం గౌడ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి అనిల్,నూతపల్లి చిన్న గంగాధర్,దాసరి చిన్న శ్రీనివాస్,చిన్ని, సందీప్,కార్తీక్, ఒనూతపల్లి రమేష్,సత్యం తదితరులు పాల్గొన్నారు.




# ఘాటి ట్రైలర్ విడుదల

## సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటదో చూద్దురు కానీ ....

లేడీ సూపర్ స్టార్ అనుష్క శెట్టి తన కెరీర్ స్పీడ్ పెంచింది. రెండు సంవత్సరాల క్రితం వచ్చిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమా మంచి విజయాన్ని అందుకుని, ఆమెకు మళ్లీ బజ్ తీసుకువచ్చింది. ఇప్పుడు అనుష్క మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే 'ఘాటి' . ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు క్రిష్ జాగర్లమూడి. ఈ క్రేజీ కాంబినేషన్ గతంలో వేదం సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ఓ ప్రత్యేక స్థానం ఏర్పరిచింది. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ కలిసి మళ్లీ ఘాటి కోసం జతకట్టారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, ఈ సినిమా కోసమే క్రిష్ తన మరో సినిమా హరిహర వీరమల్లును తాత్కాలికంగా విరమించాడన్న వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొట్టాయి. అయితే తాజాగా మూవీ ట్రైలర్ విడుదల చేశారు.ట్రైలర్‌లో ప్రతి సన్నివేశం ఆకట్టుకుంటుంది.విలేజ్ మహిళా మాస్ అవతార్‌లో అనుష్క లుక్ బాగుంది. ఆమె యాక్షన్ సీక్వెన్సెస్‌లో అదరగొట్టింది. ట్రైలర్ మొత్తం కూడా యాక్షన్ డ్రాప్‌లోనే సాగింది. చివరలో సీతమ్మోరు లంకా దహనం చేస్తే ఎట్టుంటదో చూద్దురు కానీ.. అనే పవర్ ఫుల్ డైలాగ్ వినిపించింది. మిగతా డైలాగ్స్ కూడా చాలా పవర్ ఫుల్‌గా ఉన్నాయి.మూవీని సెప్టెంబర్ 5, 2025న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ ట్రైలర్ ద్వారా తెలియజేశారు. ట్రైలర్ చూస్తుంటే ఈ మూవీతో అనుష్క మరో భారీ హిట్ కొట్టడం ఖాయంగా కనిపిస్తుంది. విక్రమ్ ప్రభు, అనుష్క శెట్టి ప్రధాన పాత్రలలో దర్శకుడు క్రిష్ జాగర్లమూడి ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బేనర్‌పై తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, టీజర్, సాంగ్స్ అందరినీ ఆకట్టుకుని, సినిమా పట్ల అంచనాలను హైకు తీసుకెళ్లాయి. ముఖ్యంగా అనుష్కను మరో కోణంలో చూపించేందుకు క్రిష్ తీసుకున్న ఈ కొత్త ప్రయత్నం చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమా ఎప్పుడో విడుదల కావల్సి ఉన్నా అనేక కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. మధ్యలో రిలీజ్ డేట్‌కు సంబంధించి ఎలాంటి క్లారిటీ కూడా ఇవ్వలేదు.మొత్తానికి ఈ చిత్రం సెప్టెంబర్ 5న విడుదల కానుండడంతో ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# పెద్ది కోసం కిస్సిక్ బ్యూటీ..

## రంగస్థలంలో ఉన్నట్లే పెద్ది సినిమాలో ఒక ఐటెంసాంగ్


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం పెద్ది . ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ఫస్ట్ గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టాలీవుడ్ మాత్రమే కాదు పాన్ ఇండియా మొత్తం ఈ సినిమా కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.ఇక తాజాగా పెద్ది సినిమా గురించిన ఒక వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ సినిమాలో కూడా రంగస్థలంలో ఉన్నట్లే ఒక ఐటెంసాంగ్ ఉందట. ఉత్తరాంధ్ర ఫోక్ సాంగ్ గా ఈ సాంగ్ ను తెరకెక్కించబోతున్నారని తెలుస్తోంది. ఇక ఈ సాంగ్ లో చరణ్ పక్కన చిందెయ్యడానికి అందాల భామ శ్రీలీల ను రంగంలోకి దించారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో స్టార్ హీరోయిన్లు.. స్పెషల్ సాంగ్స్ చేయడానికి ఏ మాత్రం వెనుకాడడం లేదు. ఇప్పటికే శ్రీలీల.. కిస్ కిస్ కిస్సిక్ అంటూ పుష్ప 2 లో బన్నీ సరసన ఆడిపాడింది.కిస్సిక్ సాంగ్ శ్రీలీల రేంజ్ నే మార్చేసింది. అందుకే చరణ్ కు ధీటుగా డ్యాన్స్ వేసే హీరోయిన్ కోసం వెతికి వెతికి చివరకు శ్రీలీల వద్ద వచ్చి ఆగాడట బుచ్చిబాబు. ఇక ఇప్పటికే శ్రీలీలను సంప్రదించగా అమ్మడు కూడా సై అనేసిందని సమాచారం. త్వరలోనే వీరి మధ్య సాంగ్ షూటింగ్ ను మొదలుపెట్టనున్నారట. ఇదే కనుక నిజం అయితే థియేటర్ లో వీరిద్దరి డ్యాన్స్ కు బాక్సులు బద్దలు అవ్వడం ఖాయమే అని చెప్పాలి. నిజం చెప్పాలంటే శ్రీలీలకు ఈ మధ్య ఐటెంసాంగ్స్ నే బాగా పేరు తెస్తున్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే పరాజయాలతోనే నెట్టుకొస్తోంది. ప్రస్తుతం అమ్మడి ఆశలన్నీ మాస్ జాతర పైనే పెట్టుకుంది. మరి ఆ సినిమా అమ్మడికి హిట్ ను అందిస్తుందా.. ? లేక మళ్లీ పెద్ది లోని ఐటెంసాంగ్ తోనే పేరు తెచ్చుకుంటుందా.. ? అనేది చూడాలి.




# పెళ్లి చేసుకుని.. పిల్లలు కనాలని ఉంది.. కానీ అది ఒక్కటే ప్రాబ్లెమ్

నాకు పెళ్లి చేసుకోవాలని ఉంది.. పిల్లలు కనాలని ఉంది అని అంటున్నారు మృణాల్ ఠాకూర్ అదేదో జస్ట్ ఇప్పుడు పుట్టిన ఆలోచన కాదు. ఎప్పటి నుంచో ఉంది. నా చిన్నప్పటి నుంచీ నాదైన కుటుంబం మీద నాకు చాలా క్లారిటీ ఉంది అని చెబుతున్నారు.కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు ఈ మాటలేంటని విన్నవారందరూ వండర్ అవుతున్నారు. కెరీర్‌కీ, పెళ్లికి సంబంధం ఉందా? అంటే కచ్చితంగా ఉంటుందనే అంటున్నారు మృణాల్. ఇప్పుడు డైరీల్లో కాల్షీట్లన్నీ ఫుల్‌గా ఉన్నాయి.ఏడాదికి రెండు, మూడు సినిమాల రిలీజులున్నాయి. వాటి షూటింగులు, ప్రమోషన్లు, డబ్బింగ్‌లూ అంటూ చాలా బిజీగా ఉన్నాను. అందుకే పెళ్లి ఇమీడియేట్‌గా చేసుకోవాలని అనుకోవడం లేదని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు.పెళ్లి గురించి ఇంతగా మాట్లాడుతున్నారంటే.. మనసులో ఎవరైనా ఉన్నారా? అనే అనుమానాలు వెంటనే మొదలవుతాయి. అలాంటిదేమీ లేదు. సరైన టైమ్ వచ్చినప్పుడు అన్నీ పర్ఫెక్ట్ గా కుదురుతాయన్నది నా నమ్మకం అని అడగబోయే ప్రశ్నకు ముందుగానే ఆన్సర్ ఇచ్చేస్తున్నారు ఈ లేడీ.నార్త్ లో వరుసగా ప్రాజెక్టులు సైన్ చేస్తున్నారు మృణాల్. సౌత్‌లో అల్లు అర్జున్ – అట్లీ మూవీలోనూ మంచి రోల్ చేస్తున్నారు. కోలీవుడ్ నుంచి చాలా మంది కథలు వినిపిస్తున్నారట. బిజీగా ఉండాలనో, సంపాదించేయాలనో సినిమాలు చేయట్లేదట మృణాల్. మంచి సబ్జెక్టులో ఇన్వాల్వ్ అయితే ఆ కిక్కే వేరన్నది ఈ లేడీ ఫీలింగ్. గుర్తుండిపోయే సినిమాలు చేయాలన్నదే టార్గెట్ అంటున్నారు హాయ్ నాన్న బ్యూటీ.





# ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో మంచు మనోజ్ కొత్త సినిమా..



టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నేటికి ఆయనకి 21 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మంచి విజయాలతో పాటు ఎన్నో ఒడిదుడుకులను కూడా ఎదుర్కొన్నారు. చాలా కాలంగా సినిమాలకి దూరంగా ఉన్న మనోజ్ ఇటీవల భైరవం అనే చిత్రంతో పలకరించాడు. మల్టీ స్టారర్ చిత్రంగా ఈ మూవీ అలరించింది. ఇక ఇప్పుడు మళ్లీ ఒక పవర్‌ఫుల్ సినిమాతో రెడీ అయ్యారు. తాజాగా "డేవిడ్ రెడ్డి" అనే టైటిల్‌తో మనోజ్ 21వ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి డైరెక్ట్ చేయగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్, మేకర్స్ విడుదల చేసిన సమాచారం ఈ ప్రాజెక్టుపై భారీగా ఆసక్తిని పెంచాయి.ఈ సినిమా కథ 1897 నుంచి 1922 మధ్యకాలాన్ని ఆధారంగా చేసుకుని రూపొందుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొంటూ, కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడి కథగా ఇది తెరకెక్కుతోంది. మనోజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని లుక్‌లో, ఒక విప్లవవాది పాత్రలో కనిపించనున్నారు. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించాడు ఢిల్లీలో పెరిగాడు ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించాడు అనే స్టేట్మెంట్‌తో రివీల్ చేసిన టైటిల్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇటీవల భైరవం సినిమాలో తన యాక్టింగ్ స్కిల్స్‌తో ప్రశంసలు అందుకున్న మనోజ్, ఇప్పుడు మిరాయ్ అనే చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు. అలాగే "డేవిడ్ రెడ్డి"లో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించబోతున్నారు.సినిమా కేవలం యాక్షన్ డ్రామా కాదు, ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన భావోద్వేగాలు, తాత్వికత కలగలిసిన హై ఓక్టేన్ డ్రామాగా రూపొందుతోందని తెలుస్తోంది.టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మనోజ్ 21 సంవత్సరాల జర్నీని బ్యాంగ్‌తో సెలబ్రేట్ చేస్తున్నారు. ఈసారి, ఒక నిర్భయ తిరుగుబాటు దారుడిగా వస్తున్నారు. #MM21 టైటిల్ 'డేవిడ్ రెడ్డి'. ఇది 1897 –1922 నేపథ్యంలో సాగే తీవ్రమైన చారిత్రక యాక్షన్ డ్రామా" అని చిత్రబృందం తెలిపింది. తాజాగా రిలీజ్ అయిన పోస్టర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. మనోజ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచే అవకాశం ఉన్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా మనోజ్‌కి కంబ్యాక్ హిట్ ఇస్తుందా? అసలు "డేవిడ్ రెడ్డి" అనే పాత్రలో మనోజ్ ఎలా కనిపిస్తారు? అనేది తెలుసుకోవాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com